# ★ ధనవిస్తారత తగ్గితే? ★

శ్రీ మద్దాళి మల్లికార్జునరావు బి.కాం., బి.యల్.

గత వ్యాసంలో "అర్థవిక్షేపం" ఆర్థికవిధానమునేలా తారుమారుచేస్తుందో గమనించాం. "అర్థవిక్షేపం" లేక "ధనవిస్తారత" మూలంగా దేశంలో "ఉత్పత్తి" వృద్ధిచేయుటకు తోడ్పడినట్లు కూడా చూచాం. కాని ధనవిస్తారతవల్ల దేశంలోని "జీవనప్రమాణం" నానాటికి పెరుగుటవశ్యం. ఇలా ధరలు పెరిగే "జీవనప్రమాణపరిగోపా"న్ని ఆర్థికశాస్త్రజ్ఞులు అక్కరలేనిదని కాదని చెప్తారు. కారణం వినిమయం పెరుగుట ధరలతోపాటు ఉత్పత్తి వృద్ధికాకపోవటం. మన దేశంవంటి పేదదేశాలలో అపరిమిత "అర్థవిక్షేపం" పెంచితే కంపువద్దని కారికగల్ల గట్టిమేలు కాబట్టి ప్రభుత్వం వారివిధానం విపరీతమగుచుంది. అందువల్లనే ప్రభుత్వం యీ ధనవిస్తారతను అరికట్టుటకు యనేకమార్గాలు చూడవలసి వచ్చింది. ప్రభుత్వం తయారించిన "ధనరాశిప్రికోవ విస్తారత" అరికట్టినట్లైతే "అర్థసంకోచం" (Deflation) యంటాము. ఈ అర్థసంకోచాన్ని ఆయా క్రమమార్గాలద్వారానే ఆర్థికవిధానంలో ప్రవేశపెట్టవలసిన చెప్పటం నిశ్శబ్దంగానే. కాని అర్థసంకోచం క్రమేపి ఆయా క్రమమార్గాలద్వారా కలుగచేయుటాన్ని "రిఫ్లేషన్" (Reflation) అంటారు. అయితే మొత్తంమీద "అర్థవిక్షేపసంకోచములు" రెండుగూడా దేశానికి ద్రోహం చేసేవాయని లోగడ వ్యాసంలో పరిశీలించాం. ఈ "అర్థసంకోచం" ధనవిస్తారతవలన కలిగే "ఉత్పత్తి"కి బద్దలాగా తయారగుతుంది. అంటే ధనవిస్తారత తగ్గుకొలది ఉత్పత్తిదారుల వెనుకంజవేయుటం తటస్థిస్తుంది. దానికి కారణం ధనవిస్తారత దేశంలో యెప్పుడైతే తగ్గుతుందో అప్పుడు ప్రమాణమెము తనపూర్వపు "వినిమయశక్తి"ని కోల్పోతున్నదన్న మాట.

అర్థసంకోచం దేశంలో అనేకకారణాలవల్ల కలుగవచ్చు. (1) దేశంలో "ధనరాశి" స్థాయిగాయుండి "ఉత్పత్తి" పెరుగుట (2) "ధనరాశి" తగ్గింపబడి "సరఫరా" స్థాయిగ యుండుట (3) "ధనరాశి" "ఉత్పత్తి" నిలకడగా యుండి "యుబవిదానం" తగ్గిపోవుటవలనగూడా వాడకపు పెరిగిన శాస్త్రయుగులకు పంపించవచ్చు. పై కారణములవల్ల ప్రమాణనాణెము లోపల వినిమయశక్తి వృద్ధినొందుట తటస్థించును. అనగా ధనవిస్తారత తగ్గి నాణెముయొక్క శక్తియొక్క గుణం యున్నమాట. ఇలాంటి పరిస్థితులలో "దేశ యుత్పత్తి" విపరీతంగా ఎలావృద్ధినందునో చూద్దాం.

## ఉత్పత్తి

ధనవిస్తారత దేశంలో యెక్కువగు పరిస్థితులలో ధరలు విపరీతంగా పెరిగిపోవటం యేలాగుంటుందో గత వ్యాసంలో గమనించాం. ఇలా ధరలు పెరిగేటప్పుడు ప్రతి యుత్పత్తిదారు తన యుత్పత్తిని వృద్ధిచేయుటానికి ప్రయత్నిస్తారు. అనగా దేశమున్న ధనాన్ని దాచుటకంటే వస్తురూపంలో పెట్టటం లాభదాయకమనుకుంటారు. పై పరిస్థితులలో యేకయుత్పత్తిదారు తనకు వ్రతనాన్ని పెర్చించి వస్తుస్వీకరణచేసిన ప్రమాణనాణెము వినిమయశక్తి యెక్కువగునపుడు (అనగా ధరలుతగ్గునపుడు) తన పెట్టుబడివనం తనకు లక్ష్మీకటాక్షం సహాయం. అందువలన ధరలు పడిపోవునను సూచనకలిగిన యే యుత్పత్తిదారుకూడా గుత్తధనాన్ని పెర్చింప సాహసించడు. అందువల్లనే "అర్థసంకోచం" "ఉత్పత్తి"కి హానిచేయుటం తటస్థించుచున్నది. అయితే సాధారణమైన వ్యక్తికి "అర్థసంకోచం"వల్ల ఉత్పత్తి పూర్తిగా మట్టగించుకొనునా యను సందేహం రావచ్చు. కాని ఇది యిలాజరుగదు. ప్రతి యుత్పత్తిదారు లాభదాయకంచేసి యుత్పత్తిచేయను. (కొద్దిపాటి లాభాలు పొందించేరోజుల్లో యెక్కువభత్యం పెట్టుకొని తనవృత్తిని వృద్ధిచేయుటకు వెనుకంజ వేస్తారు. అంటే ఖర్చులు తగ్గించుకొనటానికి ప్రయత్నిస్తారు. దీనికి ఫలితం తనపరిశ్రమలోయుండే కామేదార్ల లేక శ్రామికులసంఖ్య తగ్గించుకొనవలసివుంటాదన్నమాట. ఇది ప్రభుత్వానికి కొరకరాని "నిరుద్యోగ"సమస్యగా పరిణమిస్తుంది. నిరుద్యోగసమస్య నివృత్తిగాక్క మనదేశంలో ఇలాంటి పరిస్థితులు సంభవిస్తే కాలచ్రత తరలింపేదే

—కొరవ 9 పేజీలో.



ఢిల్లీ ఇంద్రప్రస్థ కాలేజీలో మంజాదత్తా అనే విద్యార్థినికి గవర్నర్ జనరల్ రాజగోపాలాచారి డిగ్రీనిస్తున్నారు.

# ధాన్యం కంట్రోలుధరకు ప్రభుత్వం ఏజంట్లద్వారా తీసుకోవలెను

## గుడివాడ తాలూకా రైతుకాంగ్రెస్ సూచన

1–1–49 తేదీ గుడివాడతాలూకా రైతుకాంగ్రెస్ సేవకుల గుడివాడలో శ్రీ కాజ బసవయ్యచౌదరిగారి అధ్యక్షతను సమావేశమై యీదిగువ తీర్మానములు గావించిరి.

కంట్రోలుధరలకు మిల్లర్లు ఖరీదుకు తీసుకొనకపోవుటయు రైతులు అవసరమైన ఖర్చులకు వరపంటలేనందున రైతులు మిల్లువద్దకు తీసుకువచ్చిన ధాన్యమునకు ఏక్కువవాస్లు బస్తా 1కి 188 లు పౌ॥ తీసుకొనుచూ కంట్రోలుధరకు తగ్గించి తీసుకొనుటయు, E ఫారముల వెంటనే ఇవ్వకపోవుటయు యిచ్చినాదల్యకంటె రసీదుల ఎక్కువ ఖరీదువ్రాసి సంతకములు చేయించుకొనుటయు ప్రభుత్వోద్యోగులకు చెప్పినప్పటికి వెంటనే చర్యతీసుకొనకపోవుటవల్ల రైతులకు ఎక్కువనష్టము కల్గుచున్నది. గాన వెంటనే ప్రభుత్వమువారు కంట్రోలుధరకు ధాన్యమును తమ యేజెంటుద్వారా తీసుకోవలసినదిగా ప్రభుత్వమువారిని కోరిరి.

గుడివాడ మునిసిపాలిటీ, తాలూకాలోగల గ్రామాదుల బండ్లకు బండి 1కి రు 0-1-0 పౌ॥ రోజువారి బండి ఎప్పుడువచ్చిన అప్పుడు స్థలనిర్ణయంలేకుండా వసూలుచేయుచుండిరి. ఎన్ని యేండ్లకం బండ్లకు వసూలుచేయవలసినది రైతులకు తెలియనందువల్ల వసూలుదార్లు విచక్షణలేకుండా ప్రతిబండికి పన్ను వసూలుచేసి రైతులను యిబ్బందిపరచుచున్నందున రొద్దవన్నులు వసూలురూల్సును ఒకకాపీ యిప్పించవలసినదిగా యీ కమిటీవారు కోరుచున్నారు.

ము॥ సిపాల్టీయర్థా గ్రామాదుల రైతులు యెంత దూరంలో వున్న బండ్లకు సంవత్సరపన్నులు కట్టవలసియున్నది. యీ రూల్సుకూడా యిప్పించవలసి కోరిరి.

—ఒక విలేఖరి.



9—1—49 తేది జరిగిన కృష్ణామైనింగ్ కంపెనీ వార్షికోత్సవంలో పాల్గొన్ననాయకులు. మైకాపెద్దలు: ఎడమనుండి కుడికి కూర్చొని వున్నవారు: వనుపులేటి సిద్దయ్య, కంపెనీ ప్రొప్రయిటరు గోగినేని వెంకటసుబ్బయ్యనాయుడు, నెల్లూరు వెంకటరామానాయుడు, బొమ్మలూరు వీరరాఘవరెడ్డి, నార్ల వెంకటేశ్వరరావు, బెజ్జవాడ గోపాలకృష్ణారెడ్డి, కంపెనీ జనరల్ మేనేజరు పి. సి. రెడ్డి.

## రైతుపంచాంగం

### — దేశారిష్టము —

1949 ఫిబ్రవరి 3 తేదీనుండి మార్చి 13 తేదీ వరకు కుజుని, సమస్తకం = యుద్ధ భయము, దుర్భిక్షము =

జనవరి:

29 శని అమావాశ్య, పగలు 8.14 గం॥ల వరకు
30 ఆది పాడ్యమి, పగలు 9.57 గం॥ల వరకు
31 సోమ విదియ, పగలు 12.4 గం॥ల వరకు

ఫిబ్రవరి:

1 మంగళ తదియ, పగలు 2.34 గం॥ల వరకు
2 బుధ చవితి, సా॥ 5.16 గం॥ల వరకు
3 గురు పంచమి, రా॥ [illegible] గం॥ల వరకు
4 శుక్ర షష్ఠి రాత్రి 10.35 గం॥ల వరకు.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

—జమీన్ రైతు—
సాలుచందా రు 6—4—0
విడిపత్రిక 0—2—0

# ★ మైకా గనులు ఏలం ★

—o—

## షెడ్యూలు

నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా తోగవల్లి గ్రామములోచేరిన వాది ప్రతివాదులకు హక్కుగల—

**1** సిద్ధేశ్వరస్వామివారి తోగవారిగుంటప్లాటు
తూ. సైదాపురం పోవుదారి కొంతవరకు గజలక్ష్మి మైకాప్లాటు
ద. సాగుబడిచేను
ప. విశ్వేశ్వర మైకాప్లాటు A కొంతవరకు పాండురంగ మైకా కొంతవరకు
ఉ. పాండురంగ మైకాప్లాటు
యీ హద్దులలోని రు 6-0

**2** మంగమ్మగని ప్లాటు
తూ. బూదరగని ప్లాటు
ద. దాగడాం బొందరి
ప. జాబులాపురం బొందరి
ఉ. గాడిగని ప్లాటు రు 50-0

**3** బూదరగని ప్లాటు
తూ. పెద్దబయ్యకొండ
ద. వసంతకల్యాణి ప్లాటు
ప. మంగమ్మగని ప్లాటు
ఉ. కొలింగుంట ప్లాటు రు 50-0

**4** గాడిగని, దుదారాగని ప్లాటు
తూ. కొలింగుంట ప్లాటు
ద. మంగమ్మగని ప్లాటు
ప. జాబులాపురం బొందరి
ఉ. జాబులాపురంపోవు బండ్లదారి
రు 50-0

**5** కొలింగుంట ప్లాటు
తూ. సాగుబడి
ద. బూదరగని ప్లాటు
ప. గాడిగని, దుదారాగని ప్లాటు
ఉ. జాబులాపురంపోవు బండ్లదారి కొంతవరకు విశ్వేశ్వరమైకా B ప్లాటు కొంతవరకు
యీ హద్దులలో రు- 50-0

షరా:- 2, 3, 4, 5 ప్లాట్లు రిసీవరుగారి యిష్టానుసారం వేరుగాగాని - ఒకటిగాగాని ఏలం వేయబడును.

**6** సిద్దయ్య గనిప్లాటు
తూ. విశ్వేశ్వరమైకా B ప్లాటు
ద. జాబులాపురంపోవు బండ్లదారి
ప. జాబులాపురం బొందరి
ఉ. దాగడంపోవు కాలిదారి గొల్లుమానుగనిప్లాటు
యీ హద్దులలో రు 35-0

**7** విశ్వేశ్వర మైకాప్లాటు B
తూ. సాగుబడి, కొంతవరకు సిద్ధేశ్వరస్వామి ప్లాటు
ద. కొలింగుంట ప్లాటు, జాబులాపురం బండ్లదారి
ప. శ్రోత్రియందార్ల కొండభూమి సిద్దయ్యప్లాటు
ఉ. విశ్వేశ్వరమైకా ప్లాటు A
ఈ హద్దులలో రు 20-0

**8** విశ్వేశ్వర మైకాప్లాటు A
తూ. శ్రోత్రియందార్ల భూమిలోని సిద్ధేశ్వరస్వామి ప్లాటు పాండురంగప్లాటు
ద. విశ్వేశ్వర B ప్లాటు
ప. శ్రోత్రియందార్లభూమిలోని గొల్లుమాను ప్లాటు
ఉ. పాండురంగ మైకా ప్లాటు
ఈ హద్దులలోని రు 15-0 లు

**9** గొల్లుమాను గనిప్లాటు
తూ. విశ్వేశ్వర A ప్లాటు కొంతవరకు:
ద. దాగడంపోవు కాలిదారి
ప. జాబులాపురం బొందరి
ఉ. వరవకాల్వ యీహద్దులలో రు 70-0

**10** కోటీశ్వర మైకా ప్లాటు
తూ. కొత్తగాకట్టిన గ్రామ నత్తంభూమి
ద. సైదాపురం గ్రామ చెరువుకుపొయ్యే వరవ కాల్వ
ప. జాబులాపురంపొయ్యే బండ్ల బాట కొంత వరకు శ్రీరామవిలాస్ ప్లాటు కొంతవరకు
ఉ. దొడ్లమిట్టప్లాటు
యీహద్దులలోని మమారు రు 10-0 లు

**11** దొడ్లమిట్ట మైకాప్లాటు
తూ. రావికోట కొంతవరకు మమలోయవాండ్ల తోట కొంతవరకు
ద. కోటీశ్వర మైకా ప్లాటు
ప. రామవిలాస్ ప్లాటు
ఉ. ఏరు ఈహద్దులలోని రు 15-0 లు

**12** చింతమాను మైకాప్లాటు
తూ. పాతగ్రామనత్తం
ద. వరవకాల్వ
ప. చుక్కగని మైకాప్లాటు
ఉ. సాగుబడిభూమి
ఈ హద్దులలోని రు 40-0 లు

**13** వేపమానిగనిప్లాటు
తూ. చూలతోపు సాగుబడి
ద. ఏరు
ప. అమ్మగనిప్లాటు
ఉ. తోటమానిగనిప్లాటు
ఈహద్దులలోని రు 35-0 లు

**14** తాటిమానుగని ప్లాటు
తూ. ఆదూరు చినకొండయ్య వగైరాల పెద్దతోట
ద. వేపమానుగనిప్లాటు
ప. పాతకగనిప్లాటు
ఉ. పూలుకూరుగ్రామ బొందరి
ఈ హద్దులలోని రు 60-0-

**15** అమ్మగనిప్లాటు
తూ. వేపమానుగనిప్లాటు
ద. ఏరు
ఉ. పూలుకూరుగ్రామ బొందరి
ఈ హద్దులలోని రు 20-0-

**16** అత్తిమానుగని, పాతరగనిప్లాటు
తూ. దాగడంనుండి పూలుకూరుకిపోవుదారి
ద. ఏరు
ప. పరమేశ్వర, చుక్కగనిప్లాటు
ఉ. పూలుకూరు బొందరి
ఈ హద్దులలోని రు 40-0-

**17** చుక్కగని, పరమేశ్వరమైకాగనిప్లాటు
తూ. అత్తిమాను పాతరగనిప్లాటు
ద. ఏరు
ప. దాగడంగ్రామ బొందరి
ఉ. పూలుకూరుగ్రామ బొందరి
ఈ హద్దులలో రు 40-0-

**18** వావిళ్ల దిబ్బప్లాటు
తూ.} ద.} సైదాపురం బొందరి
ప. మనుబోలు వెంకయ్యచేను
ఉ. సాగుబడిచేను V

**19** నటరాజ నవనీత మైకాప్లాటు
తూ. కుంచాల రాగడిచేను కొంతవరకు. శ్రోత్రియందార్ల భూములు కొంతవరకు
ద. రాజ్యలక్ష్మి మైకాప్లాటు
ప. రాచపూటి రామలింగంశెట్టిగారి దుంపచేను
ఉ. చాప్పదొమ్మ కొంతవరకు, శ్రోత్రియందార్ల భూములు కొంతవరకు
యీ హద్దులలో రు 14-0

**20** పాండురంగ మైకాప్లాటు
తూ. తోపాడుగుంట
ద. విశ్వేశ్వర మైకాప్లాటు A
ప. శ్రోత్రియందార్ల భూమి
ఉ. వరవకాల్వ యీహద్దులలో రు 5-0

21 వాసవాంబ మైకాప్లాటు
తూ. కుంచాల రాగడిచేను
ద. గజలక్ష్మి మైకాప్లాటు
ప. సైదాపురంనుండి పూలుకూరుకిపోవు బండ్లబాట
ఉ. వల్లాపు రాజీగారిభూమి
యీ హద్దులలో రు- 2-0

22 సుధాకర మైకాప్లాటు
తూ. దేగపూడిరోడ్డు
ద. వనువుల పోలిగాడు సాగుబడి
ప. నెంకుదురు చంగయ్య సాగుబడి భూమి
ఉ. శ్రోత్రియందార్ల భూములు
యీ హద్దులలో రు- 3-0

★

గూడూరుతాలూకా వెంకటపల్లి మజరా సైదాపురం గ్రామములో సిద్దలకొండ. పాటుకొల్లబల్లి రేగులమల్లాం అను ప్రదేశంలో:-

23 కొండవేను మైకాప్లాటు
తూ. అందేముబ్బయ్య సాగుబడి
ద. పాలెప్పరెడ్డు కొంతవరకు. రాచ్చపల్లిగని కొంతవరకు
ప. శ్రోత్రియందారుల భూమి
ఉ. బొల్లపాడిగుంట కొంతవరకు, శ్రోత్రియందార్ల భూములు కొంతవరకు
యీ హద్దులలో రు 9-0-

24 రాచ్చపల్లిగని
తూ.} ఉ.} కొండవేను మైకాప్లాటు
ద. పాలెప్పరెడ్డు
ప. శ్రోత్రియందార్లభూమి
యీ హద్దులలో రు 4-0-

## నెల్లూరు సబార్డినేటు జడ్జికోర్టు
### అసలు 41/48

ఆదూరు రామసుబ్బమ్మ వగైరాలు — వాదులు
ఆదూరు సిద్దయ్య వగైరాలు — ప్రతివాదులు

షెడ్యూలు దాఖలా గనులకొరకు తే 8-2-49 దీన నెల్లూరులో రిసీవరువారి యింటి వద్ద ఉదయం 8 గం. నుండి 11 గం. వరకు సాయంత్రం 2 గం. నుండి 6 గం. వరకు బహిరంగ యేలము వేయబడును.

### షరతులు

(1) కవులు క్లుప్తకాలము 5 అయిదు సంవత్సరములు.

(2) పాటపెట్టు ప్రతివారును ముందుగా రిసీవరుగారి వద్ద రు 100-0-0 లు ధరావత్తు కట్టి పాటపెట్టవలయును.

(3) పాట ఖాయపరచిన వెంటనే, పాట మొత్తమైన ప్రథమ సంవత్సరపు మొత్తములో ¼ వంతు కట్టి రశీదు పొందవలయును.

(4) మిగత ¾ వంతు మొత్తము 15 రోజులలోగా రిసీవరువద్ద చెల్లించి Lessee అగ్రిమెంటు వ్రాసిచ్చి కవులు ముచ్చిలికాలు వ్రాయించుకొనవలయును.

(5) మిగత నాలుగు సంవత్సరములు, ప్రతి సంవత్సరము ప్రారంభమునకు ఒకనెల ముందు Lessee, lessor కు సంవత్సరపు లీజు మొత్తము పూర్తిగా చెల్లించి కిస్తు మామూలైన రశీదుపొంది గని పనులు జరుపుకొనవలయును. అట్లు ఏ సంవత్సరముగాని క్రమముగా చెల్లించనియెడల Lessee కి యేలాటి నోటీసులేకనే Lessor, లీజును రద్దుచేయుటకు అధికారము కలిగియుండవలయును.

(6) ~~రిజిష్టరు కవులు పొందునప్పుడు, ఒక సంవత్సరము మొత్తమునకు [illegible] ఇప్పించవలెను.~~

(7) లీజు కాలము అయిదు సంవత్సరములలోగా యెప్పుడైనా సదరు గనులలో Lessee పనుకు రాక నష్టముపర్చుచేయెడల సంవత్సరము ప్రారంభమునకు ఒకనెల ముందుగా Lessor కు lessee నోటీసు ఇచ్చి వదలుకొనుటకు అధికారము కల్గియుండవలెను. అట్లు వదలుకొనినప్పుడు లీజుకూడా రద్దుకావలయును.

(8) సదరు గనులలో రాబడు యావత్తు మైకాను మాత్రం ప్రతి నెలలో 1-వ తేది మొదలు 5 తేది లోపల రిసీవరువల్లగాని వారివల్ల నియమింపబడు యేజంటువల్లగాని, పర్మిటుపొంది సరుకును తీసికొని పోవలసినదేగాని స్వయముగా తీసికొనిపోకూడదు.

(9) కవులు ఆఖరున Lessee గనులను మంచిస్థితిలో పెట్టి Lessor స్వాధీనపర్చవలయును.

(10) ఏలమునకు సంబంధించిన ప్రతి విషయములోను రిసీవరుగారికి సర్వాధికారములు వుంచుకొనబడినవి.

కోడూరు వెంకటరమణారెడ్డి
రాయాజీపేట —రిసీవరు-
నెల్లూరు ——

Printer Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore.